ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 11-11-2025 | పేజీలు: 10

# వైభవంగా లక్ష్మీనారాయణుడి బ్రహ్మోత్సవాలు.

- నేడు రథోత్సవం సోమవారం నుండి జైనథ్ జాతర ప్రారంభం
- రథోత్సవంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, మార్కెట్ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి.





5లో

# తెలంగాణగానం.. మూగపోయింది


## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత.

## ఆయన రచనలు,గేయాలు,తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి..

తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ కవి రచయిత అందెశ్రీ తెలంగాణ గానం మూగబోయింది. ఆయన అకస్మిక యావత్ తెలంగాణ కవుల రచయితల మేధావులకు దిగ్భ్రాంతిని గురిచేసింది. ఆయన రాజధానిలో కొంతకాలంగా అనారోగ్యానికి గురియై ఇంటి వద్దనే ఉంటున్న సమయంలో ఆయన ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలి పోయారు.ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అందెశ్రీ తుది శ్వాస విడిచారు. ఉదయం7:25 నిమిషాలకు మరణించినట్లు గాంధీ ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు.



11లో



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి)

# లంబాడిలా తొలగింపు లక్ష్యంగా ఆదివాసిల పోరాటం

- ఉద్యమ కార్య చేసిన ఆదివా సీ సంఘాల జాక్ కమిటీ
- పోరాటం లో కదిలి రండి జాక్ చైర్మెన్ చుంచ రామకృష్ణ
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. అరుణ్ కుమార్
- డిసెంబర్ 4 చిరుమల్లలో లక్ష మందితో బహిరంగ సభ
- డిసెంబర్ 9 ఆసిఫాబాద్ లో తుడుందెబ్బ లక్ష మందితో బహిరంగ సభ
- నవంబర్ 15 న అచంపేట లో చెంచుల సభ
- అన్నపురెడ్డి పల్లిలో సభ
- బొగ్గుట్ట (ఇల్లందు) నవంబర్ 30 న సభ
- గుంజేడు ముసలమ్మ సన్నిధి పాకాల కొత్త గూడలో నవంబర్ 23 న సభ

7లో



# అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ వేగంగా చేయాలి

- తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలి
- పంట కొనుగోలుకు ఈనెల కీలకం, అధికారులు జాగ్రత్తగా ఉండాలి
- నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి
- వాతావరణ వివరాలను రైతులకు తెలియాలి,
- పంట ధాన్యం నష్టపోకుండా చూడాలి
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



10లో

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,( ప్రజాజ్యోతి )**

అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో భాగంగా

# గుర్తింపు సంఘం యాజమాన్యంకు మధ్యన జరిగిన స్ట్రక్చర్ కమిటీ ఒప్పంద వివరాలు వెల్లడించిన సింగరేణి గుర్తింపు సంగం నాయకులు



**మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి యాజమాన్యానికి, గుర్తింపు సంఘము ఏఐటీయూసీ మధ్య సోమవారం జరిగిన స్ట్రక్చర్ కమిటీలోనీ ఒప్పంద వివరాలను సింగరేణి లోని గుర్తింపు సంఘం నాయకులు సోమవారం సాయంత్రం వివరించారు. వివరాల ప్రకారం 150 మస్టర్ల ఆబ్సెటిజం సర్కులర్ పై ఎలాంటి ఒత్తిడి కార్మికులపై లేకుండా గత పాత విధానాన్నే కొనసాగించడానికి అంగీకరించారు. సొంత ఇంటి పథకాన్ని అమలుపరచుటకు ఏర్పాటైన అధికారిక కమిటీలో యూనియన్ మెంబర్స్ ను కూడా తీసుకొని విధివిధానాలు నిర్ణయించి త్వరగా సమస్యను పరిష్కరించుటకు ఒప్పుకున్నారు. హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయినందున త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారు. అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని తెలిపారు. బదిలీ వర్కర్లుగా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరూ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేనిగా నియమించబడతారు. పెరిక్స్ (అలవెన్స్) లపై పడే ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారు. మెడికల్ బోర్డును యధాతధంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారు. జే ఎం ఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు ఏ 1 గ్రేడ్ వారికే కాకుండా ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఇ 1 గ్రేడ్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చ్ లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారము మార్చుటకు నిర్ణయం జరిగింది. మారుపేర్ల విషయమై ఒక్కొక్క కేసును విడివిడిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు 9 మందికి రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఇ 1 గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారు. అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డ్ లు, లాకర్స్ ఏర్పాటు చేయడానికి సర్కులర్ జారీ చేస్తారు. 1000 లోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ అయిన 2016 రూపాయలను ఇప్పించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ,డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఇతర డైరెక్టర్లు శ్రీ వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుమల్ రావు సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్ , అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య , డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కే సారయ్య , కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు అక్బర్ అలీ వంగ వెంకట్ లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం – మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**పత్తి, వరి కొనుగోలు ప్రక్రియపై రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం**




**ఆసిఫాబాద్ నవంబర్ 10 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, రైతులు సాగుచేసిన పంటను సమయానికి కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పత్తి, వరి కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి**


ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ "రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి, వరి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి,అని సూచించారు.ఢజిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా వ్యవసాయ, రవాణా, మార్కెటింగ్, పౌరసరఫరాలు, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో 40 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు –అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ "జిల్లాలో రైతుల సౌకర్యార్థం 40 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాము. అన్ని కేంద్రాలు ఎత్తైన ప్రదేశాల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాము. ప్రతి కేంద్రంలో గోనె సంచులు, ప్యాడీ క్లీనర్లు, ట్యాబులు, టార్పాలిన్ కవర్లు సమకూర్చాము. రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాము, అని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు కొనసాగుతున్నాయని, జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, రవాణా శాఖ అధికారి రామ్‌చందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అనంతలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి..ఎస్ఐ అనిల్ కుమార్.



**చింతలమానేపల్లి:నవంబర్ 10,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాపెంచికల్పేట్ మండలంలో వాహనాలుఎస్సై తనిఖీలుచేపట్టారు, వాహనాలు నడిపేటప్పుడు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని పెంచికలపేట్ ఎస్సై అనిల్ కుమార్ అన్నారు.ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చెడ్వాయిలో వాహనాల తనిఖి చేపట్టారు. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలని, అలాగే ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధం కలిగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్..



**మందమర్రి,నవంబర్ 10(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా సోమవారం క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సింగరేణి సంస్థలోని ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులు ఈ క్వాటర్స్ కౌన్సిలింగ్ లో పాల్గొన్నారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ సమక్షంలో మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియలకు సంబంధించి 107 క్వాటర్స్ బోర్డ్ ప్రకటించగా, 87 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియారిటీ ప్రకారం 18 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఏ మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాల ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వంశీ, మేనేజ్మెంట్ ట్రైని సివిల్ రాజు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) అటవీ రేంజ్ పరిధిలో ఇటుకల పహాడ్ వద్ద పెద్దపులి సంచారం

**రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పులి కదలి కలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం**

**మాకిడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు**



**సిర్పూర్ (టి) నవంబర్ 10. ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామం వద్ద పెద్దపులి కనిపించ డంతో గ్రామస్తులు భయాందోళ నకు గురయ్యారు. ఈ ప్రాంతం పులులకు ఆవాస కేంద్రంగా మారిందని స్థానికులు తెలిపారు. సిరిపుర్(టి)రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు,గ్రామా ల్లో పెద్దపులి సంచరిస్తూ దాని కదలికలపై ప్రజలకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తు న్నట్లు మాకిడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి వల్క మోహన్ రావు తెలిపారు. ప్రజలు బయటికి వెళ్లొద్దని సూచించారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం




సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాల ను మిత్రులతో కలిసి గుర్తు చేసుకుంటూ గురువులను పూలదండలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు



**సిర్పూర్ (టి) నవంబర్ 10ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్టి ప్రభుత్వ ఉన్నత జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1990- 91బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలింగన సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కరుణాకర్ గౌడ్, ఏజాజ్ అహ్మద్ ఖాన్,ప్రభాకర్, రావుజీ,నాగరాదే రాజు, విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్ అంకులు,అధ్యక్షత వహించారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలింగన సమ్మేళన కార్యక్రమానికి అప్పటి పూర్వ అధ్యాపక గురువు లైన మల్లయ్య, దిగంబర్, కిష్టయ్య, జగదీష్, సాంబశివ్, శాంత, ధన లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అట్టి సందర్భంలో పూర్వ విద్యార్థులు,అక్షర అఖండ జ్యోతి లైవెలిగించిన గురుమూర్తులకు స్వాగతం శుభస్వాగతం పలి కారు. విద్యార్థులం పూర్వ విద్యా ర్థులం ఈ పుడమి యదలో వికసించినా విద్యకు సుమూలం చదువులమ్మ ఒడిలో నేర్పిన విద్య బుద్దులు వెలుగులు ప్రసాదించి నడిపిన గురువులకు పాదాభి వందనాలు చేశారు.ఆటల పోటీ లో ఆడిన ఆటలో విజయం సాధిం చి పొందిన బహుమతులు బహు భారత భావి పౌరులుగా తీర్చిది ద్దాలనే లక్ష్యసంకల్పంతో బెత్త ములతో దండించి క్రమశిక్షణలో పెట్టి అక్షర శిక్షణలో మాకు అక్షరం నేర్పి అక్షరకాండ జ్యోతులై వెలిగిం చిన గురువు మూర్తులకు స్వాగ తం శుభ స్వాగతం చేస్తూ స్టేజిపై ఆహ్వానించారు. అనంతరం గురువులను పూల దండలతో సత్కరించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 1990- 91 విద్యా సంవత్సరంలో పదవ తర గతి చదివి పాఠశాలను వదిలి నేటికీ 34 సంవత్సరాలు గడిచిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలిం గన సమ్మేళన సందర్భంలో అం దరు ఒకచోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలతో ఒకరికొకరు పంచు కుంటూ యోగ క్షేమాలు తెలుసు కున్నారు.సుఖ దుఃఖాలు పాలు పంచుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని చదివిన పాఠశాల నాడు గురువులు నేర్పిన క్రమ శిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ! మీరు మమ్ములను గుర్తించుకొని మమ్ములను ఆహ్వానించి పూల దండలతో సత్కరించి,శాలువా లతో సన్మానించడం అభినందనీ యమని అన్నారు.మా పై మీరు చూపించిన గౌరవం ప్రేమ ఎప్పటి కీ మర్చిపోలేని జ్ఞాపకార్థంగా మిగి లిపోతుందని అన్నారు.ఆ రోజుల్లో మీరు చేసిన అల్లరి చేష్టాలు ఇప్పు టికీ మాకు గుర్తుందని అన్నారు. మీరందరూ జీవితంలో స్థిరపడి వివిధ శాఖలో వివిధ హోదాలో ఉన్నారంటే మా శిష్యులుగా గర్వ కారణమని అన్నారు. అదేవిధంగా కుటుంబ సమేతంగా ఆనందంగా సంతోషంగా ఉన్నారంటే దానికి మించిన సంతోషం ఏముంది అదే మాకు అభినందనీయం సంతోషం అని గురువులు మల్లయ్య, దిగం బర్, కిష్టయ్య, జగదీష్, సాంబ శివ్,, శాంత,ధనలక్ష్మి,అన్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలింగన సమ్మేళనంలో 1990- 91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దిమాడలో ఆంజనేయ సంతాన నాగేంద్ర నవగ్రహ శిలా విగ్రహాల ప్రతిష్ట

దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య నడిపెల్లి దివాకర్ రావు



**కాసిపేట నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామంలో సోమవారం శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన ఆంజనేయ స్వామి సంతాన నాగేంద్ర నవగ్రహ శిలా విగ్రహ సహిత శిల విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ కార్యక్రమలు జరగగా బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని దర్శించు కున్నారు ఈ సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య మాజీ ఎంపీటీసీ రామచందర్ మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి జాదవ్ గజానంద్ ఆడే జంగు సీనియర్ నాయకులు గొంది వెంకట రమణా సుధాకర్ రెడ్డి యువ నాయకులు కాసాడి భూమయ్య అటకపురం రమేష్ మచ్చ అనిల్ కంపెల్లి వెంకటేష్ పంబల సంజీవ్ మచ్చ ఆనంద్ సుదీర్ తివారీ రామ్ దేవజీ శ్రవణ్ హైదర్ లవన్ సంపత్ సురేష్ శంకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రాజీమార్గమే రాజమార్గం - సిఐ శశిధర్ రెడ్డి..

**మందమర్రి, నవంబర్ 10(ప్రజాజ్యోతి):** మందమర్రి ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన న్యాయం పొందాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధనాన్ని, విలువైన సమయాన్ని వృథా చేసుకోవడం కంటే రాజీ మార్గమే అత్యుత్తమం అని రాజీ మార్గమే రాజమార్గం అన్నారు. ఈ నెల 15వ తేదీన తలపెట్టిన ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, అలాగే కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పడుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదిరించుకోవచ్చు అని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా, ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి, సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయి అని అన్నారు. లోక్ అదాలత్ లో తమ కేసులను రాజీ పడటం ద్వారా న్యాయం జరుగుతుందని శశిధర్ రెడ్డి తెలిపారు.

# మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోంది



ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల ,10,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. సికింద్రాబాద్-బల్లార్షా రైలు మార్గంలో, కాజీపేట వైపు ఎలక్ట్రిక్ పోల్ నంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (ఎఫ్ఓ ) ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేయాగా, ప్రజల ఈ అభ్యర్థనను గుర్తించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, వెంటనే స్పందించి రైల్వే అధికారిణి అశ్విని వైష్ణవ్ కు అలాగే దక్షిణ మధ్య రైల్వే జిఎంకు లేఖలు రాశారు. దీని మేరకు రైల్వే శాఖ అధికారులు లొకేషన్‌ను పరిశీలించి, ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి (సాంక్షన్) మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ ఎఫ్ఓబీ నిర్మాణం పూర్తయితే హమాలివాడ, సూర్యనగర్, తిలక్‌నగర్, రాజీవ్‌నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డు, వేముల బస్తీ, దొరగారి పల్లె ప్రాంత ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయన్నారు . ఈ పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపే పూర్తవుతాయని ఎంపీ తెలిపారు .ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని అన్నారు."ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# వేతనాల కోసం కాంట్రాక్టు కార్మికుల ఎదురుచూపులు

**జైపూర్: నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల 7న అందాల్సిన వేతనాలు 10వ తారీకు దాటిన వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు దయమయంగా ఎదురుచూపులు చూస్తున్నారు,జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు సరియైన సమయానికి జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,వేతనాలు చెల్లించాల్సిన విషయంలో సిఎండి బలరాం నాయక్ జారీ చేసినప్పటికీ స్థానిక అధికారులు నిర్లక్ష్యం చూపిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి,చాలి చాలని వేతనాలతో కార్మికులు వారి కుటుంబాలను పోషిస్తూ ఉంటే సమయానికి జీతాలు రాకపోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉంటున్నారు,కార్మికులను ఇబ్బంది పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు,ఇకనైనా యాజమాన్యం వెంటనే స్పందించి, వేతనాల చెల్లించాలని అన్నారు.





## రాష్ట్ర స్థాయి పోటీలకు తాళ్లపేట విద్యార్థి ఎంపిక

**దండేపల్లి,నవంబర్ 10(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7 వ తేదీ హవెన్ ఆఫ్ హోప్ పులిమడుగు స్కూల్లో జరిగిన 17 సంవత్సరాల బాల బాలికల ఫుట్బాల్ జోనల్ టోర్నమెంట్లో జిల్లా పరిషత్ పాఠశాల తాళ్లపేట విద్యార్థిని కుమారి మారినేని అంజలి పాల్గొని అదిలాబాద్ ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయింది. ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు నల్గొండలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో ఈమె పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు సిరంగి సుదర్శన్, ఫిజికల్ డైరెక్టర్ రోజీ వరకుమారి తెలిపారు. ఈమెను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు, ఎస్ఎంసి సెక్రటరీ యాకూబ్ అభినందించారు.

## భారతదేశం తిరిగి విశ్వ గురువుగా తన స్థానాన్ని దక్కించుకోబోతుంది

**బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల ,10,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** భారతదేశం తిరిగి విశ్వ గురువుగా తన స్థానాన్ని దక్కించుకోబోతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జాగృతి వారపత్రిక విడుదల చేసిన ప్రత్యేక సంచికను ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణకు, ఎంపీడీవో మోహన్‌కు, గాయత్రి బ్యాంక్ మేనేజర్‌కు అలాగే పలు విద్యాసంస్థల యాజమాన్యాలకు సోమవారం అందజేసి సంఘం వంద సంవత్సరాల్లో సాధించిన విజయాలను బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ వివరించారు. ఒకప్పుడు విశ్వ గురువుగా ఉన్న భారతదేశం విదేశీయుల దురాక్రమాల కారణంగా మరియు కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ సంతుష్టీకరణ విధానాల వల్ల భారత్ తన స్థానాన్ని కోల్పోయిందని, కానీ సంఘం మంద సంవత్సరాలుగా చేస్తున్న కృషి వల్ల భారతదేశం తిరిగి విశ్వ గురువుగా తన స్థానాన్ని దక్కించు కోబోతుందని, స్వార్థం లేని దేశభక్తులను స్వయంసేవకులను సంఘం తయారు చేసిందని దీని ఫలితంగానే నేడు భారత్ అనువస్త్ర దేశంగా ఎదిగిందన్నారు. ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, భారతదేశము ఎదగడం జీర్ణించుకోలేని కొన్ని పార్టీల నాయకులు సంఘాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తున్నారని వారికి ఈ దేశం అభివృద్ధి చెందడం ఎంత మాత్రం ఇష్టం లేదన్నారు . ఇలాంటి దేశద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుమ్మ శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క మున్సిపాలిలో పనిచేసిన కార్మికునికి ఓటర్ ఐడి కార్డు ఇవ్వాలి

- ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలి
- మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ



**మంచిర్యాల ,10,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని ప్రతి ఒక్క మున్సిపాలిలో పనిచేసిన కార్మికునికి ఓటర్ ఐడి కార్డు ఇవ్వాలని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ కోరారు. విధులలో పని చేస్తున్నప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి ప్రతి ఒక్క సమస్యను వెంటనే పరిష్కరించి వారికి తగు న్యాయం చేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘంగా కోరుతున్నామని తెలిపారు. సోమవారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కమిష నర్‌కు ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మంచిర్యాల పట్టణంఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై (మరియు) ఎలక్ట్రిషన్ 68 మంది కార్మికుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం నివేదిక లో రిపోర్ట్ ఆన్లైన్ చేయకపోవడంతో సిడిఎంఏ కార్యాలయానికి వార పేడను పంపించకపోవడంతో వేతనాలు ఆగిపోవడం వల్ల కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇంజనీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్నేళ్ల నుంచి ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్నటు వంటి ఔట్సోర్సింగ్ కార్మికులు 68 మంది వీళ్లను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక మున్సిపల్ అధికారులు ఇవ్వకపోవడంతో కార్మికులు మనోవేదనా గురవుతున్నారని, చాలా ఇబ్బంది పడుతున్నారని వారి పేర్లు ఎక్కకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. మున్సిపాలిటీ లో పని చేస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారని , న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. ఈ నెలలో రావలసిన వేతనాలు ఇప్పటివరకు రాలేదని, వెంటనే ఇప్పించే విధంగా వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల పేర్లను సిడిఎంఏ త్వరగా పంపించి వీరి పేర్లను ఆన్లైన్ చేయించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను కోరామన్నారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ ఏ ఒక్క కార్మికుడికి అన్యాయం జరగదని ఎవరు చెప్పిన పుకార్లను నమ్మవద్దని ఎందరి పేర్లు సి డి ఎం ఓ ఆఫీసుకు పంపించడం జరిగిందని, మీ అందరికీ కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఇంజనీర్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోహెల్ ఖాన్, మురళి , రవికుమార్ శ్యాంసుందర్, శ్రీనివాస్, పూరెల్ల హరీష్, సలీం, జానీ మియా, వినయ్, సుధా మల్ల విక్రమ్, శేఖర్, తిరుపతి తదితరులు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు .

## అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుతాం

- మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ...
- జిల్లా అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం

**మంచిర్యాల ,10,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా, కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకల మౌతామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ అన్నారు. అడ్డా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ, అన్ని పార్టీలు ఎన్నికల సమయంలో ఓటు వేసే ఎంత్రాలుగా మాత్రమే కార్మికులను చూస్తున్నాయే తప్ప కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కార్మికుల, కర్షకుల చెమట,రక్తంబొట్టు నుండి ఆవిర్భవించిందే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని , ఇది సబ్బండ కులాల ఆత్మగౌరవమన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 50 వేలమంది అడ్డా కార్మికుల పక్షాన నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని, వివిధ కూలి పనుల నిమిత్తం రోజు వందలాదిమంది అడ్డ కార్మికులు వస్తు వెళ్తున్నారని, ప్రధాన అడ్డ కేంద్రాలైన ముఖారాం చౌరస్తా, గోదావరి రోడ్డు (ఫ్లై ఓవర్ (బ్రిడ్జి), అడ్డాల వద్ద కనీసం త్రాగునీరు సౌకర్యం లేక, మరుగుదొడ్లు లేక, అనేకమంది మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు .ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, అడ్డ కార్మికుల కనీస సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని , అలాగే కార్మికులకు లేబర్ కార్డు సమస్యలను పరిష్కరించే విధంగా జిల్లా లేబర్ అధికారిని కార్మికులకు అందుబాటులో ఉందేవిధంగా చర్యలు తీసుకొని, లేబర్ కార్మికుల వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల జీవన మనుగడ నిమిత్తం, ప్రభుత్వ రంగాల్లో చేపడుతున్న వివిధ నిర్మాణాల్లో మంచిర్యాల జిల్లా కార్మికులను 60 శాతం మందిని తీసుకోవాలని, ప్రాంతీయతకు ప్రాధాన్యతను ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల కార్మికులను తీసుకొని, స్థానిక కార్మికుల ఆకలి కేకలకు కరణం కావొద్దని , దీనిపై కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**పేరుకే కార్మికశాఖ మంత్రి.....**

మంచిర్యాల జిల్లా వాస్తవ్యులు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, కార్మికశాఖ మంత్రిగా గడ్డం వివేక్ ఉన్నప్పటికీ కనీసం ఇప్పటివరకు జిల్లా కేంద్రానికి వచ్చింది లేదని, కార్మికుల సమస్యలను చెప్పుకుందామన్న సమయం ఇవ్వడం లేదని పలువురు కార్మిక సంఘాల నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ దృష్టికి తీసుకువచ్చారు .



# శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

**ఆసిఫాబాద్ నవంబర్ 10 ప్రజా జ్యోతి:** కుల దురహంకార హత్యకు గురైన ఆదివాసి మహిళ తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో నవంబర్ 22న 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన శ్రావణి (ఎస్టీ, పర్ధాన్ తెగ) అక్టోబర్ 9, 2024న తన పొరుగువారైన శివార్ల శేఖర్ (బీసీ, బెస్త కులం)ను ప్రేమవివాహం చేసుకుంది. అయితే శేఖర్ కుటుంబ సభ్యులు ఈ వివాహాన్ని వ్యతిరేకించి కక్ష పెంచుకున్నారు. అక్టోబర్ 18, 2025న ఉదయం 11 గంటల సమయంలో నిండు గర్భవతిగా ఉన్న శ్రావణిని శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, పెద్ద కుమారుడు శివార్ల కుమార్, కోడలు శివార్ల కవితలతో కలిసి దారుణంగా కత్తితో పొడిచి, గొడ్డలితో నరికి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. శ్రావణి తల్లిదండ్రులు ఈ హత్యలో సత్తయ్య భార్య, శ్రావణి భర్త శేఖర్ ప్రమేయం కూడా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం సత్తయ్య, కుమార్, కవితలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపగా, సత్తయ్య భార్య, శేఖర్‌లను ఇంకా అరెస్ట్ చేయలేదు. ప్రభుత్వం స్పందించలేదన్న విమర్శలు సంఘటన జరిగి దాదాపు మూడు వారాలు గడిచినా జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించకపోవడం, జిల్లా ఎస్పీ నవంబర్ 2న సందర్శించినప్పటికీ బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేకపోవడం పట్ల ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాజకీయ పార్టీలలో సిపిఎం మినహా మరే పార్టీ స్పందించలేదని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ కూడా పంపించారు.

**ప్రజా సంఘాల ప్రధాన డిమాండ్లు:**

- శ్రావణితో పాటు గర్భంలోని శిశువుపై కూడా హత్య కేసు నమోదు చేయాలి.
- ఎఫ్ఐఆర్‌లో మిగతా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలి.
- కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి.



- శ్రావణి భర్త శేఖర్‌ను అరెస్ట్ చేయాలి.
- జిల్లా కలెక్టర్ తక్షణమే గ్రామాన్ని సందర్శించాలి.
- గెర్రె గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
- శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.
- కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి.
- కుటుంబానికి ఐదు ఎకరాల సాగు భూమి, ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.
- కుల దురహంకార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**ప్రజా సంఘాల పిలుపు**

"శ్రావణి కుటుంబానికి న్యాయం కోసం జరుగుతున్న పోరాటానికి అందరూ అండగా నిలవాలి. నవంబర్ 22న జరిగే చలో కలెక్టరేట్‌లో ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవిపియస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్, గుడిసెల కార్తీక్, సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు జె. రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్, టీవిజిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, సిర్పూర్ పేపర్‌మిల్లు నాయకుడు రాజన్న, తదితరులు పాల్గొన్నారు


# వివిధ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీత రచయితఅందెశ్రీకి ఘన నివాళులు


**తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ మృతికి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ పాల్గొన్న ప్రజా సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కళాకారులు**

**సిర్పూర్ (టి) నవంబర్ 10, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ పట్టణంలో అందెశ్రీకి ఘన నివాళి తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత అందెశ్రీ మృతికి సంతాపంగా ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు,కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నివా ళులు అర్పించారు.తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ మృతికి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ క్యాండిల్ ర్యాలీ రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ! నిరక్ష రాస్యులైన అందేశ్రీ పశువుల కాప రిగా జీవనం ప్రారంభించారని, అన్నారు.తన గళంతో,గొప్ప రచయితగా ఎదిగారని,ఆశు కవితలు చెప్పడలో దిట్ట అని అన్నారు.అనేక పాటలు రాసారని, తెలంగాణా ఉద్యమ గీతాలతో పాటు అనేక సామాజిక గీతాలు రచించారని,మాయమై పోతున్న దమ్మా మనిషన్నవాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా, కొలిచి మొక్కితే



అమ్మరా లాంటి పాటలు సామాజి క దృష్టి కోణంతో వ్రాశారని,గలగల గల్లు జాడు ఓరుగల్లు అంటూ సుదీర్ఘమైన వరంగల్ జిల్లా చరిత్రను తగ గళంతో ఒక పాటలో వివ రించిన గొప్ప సాహితీవేత్త అని, ఆయన కలం నుండి జాలువారి, తెలంగాణ ఉద్యమాన్ని ఉరకలె త్తించిన జయ జయహే తెలంగాణ గీతం, తెలంగాణా రాష్ట్ర గీతంగా ఎంపికై, ప్రతీ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఆలపించబ డుతున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ సంఘాల నాయ కులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తెలంగాణ కళకారులు, తదితరులు పాల్గొన్నారు.





# మరణించడానికి అనుమతి కోరుతూ వినతి

**వాంకిడి,నవంబర్ 10(ప్రజాజ్యోతి ):** కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెనమండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సునర్కార్ తిరుపతి మరణించడానికి అనుమతి కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు పెట్టుకున్నారు. కొనుక్కున్న భూమిని నలువాల సంతోష్ పట్ట చేసుకున్నారని, సంతోష్ మేడ రాజన్న సహకారం తో రౌడీలతో వచ్చి తన భార్యను తనను బూతులు తిడుతూ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు ఎఫ్ఐఆర్ చేసి చేతులు దులుపుకున్నారని తెలియజేశారు. దీనిపై ఎస్పీకి సిఐ బుద్ధ స్వామికి ఫిర్యాదు చేస్తే స్పందించలేదన్నారు. నాకు ఏమైనా జరిగితే ఎస్పీ ఎస్పీ సీఐ లాదే బాధ్యత అన్నారు. నా భార్యను చేనులో ఉండగా సంతోష్ రౌడీలతో వచ్చి బూతులు తిడుతూ కొట్టారన్నారు అయినా తొలి యంత్రాంగం స్పందించడం లేదన్నారు. నేను మానసికంగా శారీరకంగా కృంగిపోయాను మరియు ఇవన్నీ చూసి మా నాన్న మంచాన పడ్డారు నేను ఇవన్నీ భరించలేక పోతున్నాను కావున నా మరణానికి అనుమతి ఇవ్వగలరు.

# ప్రతిష్టాత్మకమైన "గ్రేటర్ ఎక్సెల్సీ అవార్డు" ను అందుకున్న అమేజింగ్ స్టార్ అశోక్ వేముల

- **జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సన్మానం**

**మంచిర్యాల ,10,నవంబర్ (ప్రజాజ్యోతి) :** ప్రతిష్టాత్మకమైన "గ్రేటర్ ఎక్సెల్సీ అవార్డు" ను అందుకున్న అమేజింగ్ స్టార్ అశోక్ వేముల ను పద్మశాలి సంఘం నాయకులు సోమవారం ఆత్మీయ సన్మానం చేశారు. ఇటీవల హైదరాబాద్ లో కంట్రీ క్లబ్ వేదికగా ఎందరో సినీ ప్రముఖులు ప్రొడ్యూసర్స్, దర్శకులు ,గాయకులు ,నటీనటుల సమక్షంలో కళా రంగంలో సేవలు అందించినందుకు " ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" వేముల అశోక్‌కు ఈ అవార్డుని ప్రధానం చేయడం పద్మశాలీలందరికీ గర్వ కారణమని ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అశోక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సంస్థ ఆధ్వర్యంలో కళా రంగంలో అశోక్ కృషిని అభినందిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రం లోని లక్ష్మీనగర్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు .. అలాగే ఈ కళా రంగంలో ఇంకెన్నో పాత్రలు పోషిస్తూ అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శిస్తూ ఇలాంటి అవార్డులు , రివార్డులు అశోక్ ను వరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు జంజిరాల నారాయణ,అడివర్ల రాజేశం, డీఎస్పీ బోస్, పరిష శ్రీనివాస్, మామిడాల సత్యనారాయణ, దేవులపల్లి రామస్వామి,రాందాస్, బొద్దున బాపూజీ, చిప్ప రామస్వామి తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి విఓ సంఘం సంపూర్ణ అక్షరాస్యత గ్రామ యువ సంఘంగా మారాలి

- ఓరుగల్లు మహా సమైఖ్య సీనియర్ సిఆర్పిలు కవిత భారతి ఆధ్వర్యంలో
- సిర్పూర్ (టి)ఆదర్శ మండల సమైఖ్యలో ఉల్లాస్ అక్షర వికా సం వయోజన విద్య పై అవగా హన సదస్సు



**సిర్పూర్ (టి) నవంబర్ 10, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ఆదర్శ మండలసమాఖ్య కార్యాల యంలో ఓరుగల్లు మహా సమైఖ్య సీనియర్ సిఆర్పిలు కవిత,భారతి ఆధ్వర్యంలో గ్రామ సంఘాల లీడర్లకు, వివోఏ లకు అక్షరాస్య తపై ఉల్లాస్ అక్షర వికాసం వయో జన విద్య కార్యక్రమం ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. ప్రతి గ్రామ సంఘం ఉల్లాస్ శిక్షణతో సంపూర్ణ అక్షరాస్యత సాధించి అక్షరాస్య సంఘముగా మారాలని అన్నారు.నిరక్షరాస్యులకు శిక్షణ ఇచ్చే మేలుకోలను నేర్పించారు. అనంతరం ఓరుగల్లు మహా సమైఖ్య సీనియర్ సిఆర్పిలు కవిత,భారతి మాట్లాడుతూ! అన్ని గ్రామాలలో నిరాక్ష రాస్యుల్ని గుర్తించి 100% శాతం అక్షరాస్యత సాధించేలా గ్రామ సంఘం సభ్యు రాలు,మండల సమాఖ్య సభ్యు రాలు కృషి చేయాలని సూచిం చారు.చదువుకుంటే కలిగే లాభా లు,చదువు లేకపోతే కలిగే నష్టాలు సమస్యల, గురించి వివరించి నిరక్షరాస్యులకు చదువుతో పాటు సంతకాలు చేయడం కూడా నేర్పా లనిఅన్నారు.మహిళలకు చదువు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సంఘాల వారి పాత్ర ఏమిటి, మండల సమాఖ్య బాధ్యత ఏమిటి అని చార్ట్ రూపకంగా వివరించి విశ్లేషించి క్లుప్తకరించి అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో మండల సమాఖ్య అధ్య క్షురాలు సిహెచ్ పద్మ,లీడర్లు జి.రాజేశ్వరి,కార్యదర్శి, కే మమత కోశాధికారి, వివో లీడర్స్, సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు

# పెంబి మండల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

స్వయంగా వైద్య పరీక్షలు చేసుకొని వసతులు ప్రజలు వినియోగించుకోవాలన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ (పెంబి) నవంబర్ 10 (ప్రజా జ్యోతి ):** పెంబిమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తుందని రోగులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉంటూ వైద్యం చేయాలని వైద్య అధికారులను సిబ్బందిని ఆదేశించారు స్వయంగా ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేసుకున్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రయివేటు ఆసుపత్రి లకు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ యం సి చైర్మన్ భూషన్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం స్థానిక మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జోనల్ క్రీడా పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్ విద్యార్థినుల అత్యుత్తమ ప్రతిభ



**సారంగాపూర్, నవంబర్ 10,ప్రజా జ్యోతి:** నవంబర్ 6 2025 నుండి నవంబర్ 8.2025 వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లెఫ్ట్ పోచంపాడు లో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్ విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలలో జగశ్రీ %ఎశ్రీశ్రీశ్రీ దీ% అండర్ 14 లో భాగంగా లాంగ్ జంప్ మొదటి బహుమతి డిస్కస్ త్రో మూడో బహుమతి షాట్ పుట్ లో రెండో బహుమతి గెలుచుకుంది ఇందు %ఎశ్రీశ్రీశ్రీ దీ%డిస్కస్ త్రో మొదటి బహుమతి హై జంప్ రెండవ బహుమతి 400 మీటర్స్ రన్నింగ్ రెండవ బహుమతి మరియు అండర్ 14 100 మీటర్స్ రన్నింగ్ సాకృతి రెండో బహుమతి అండర్ 14 కబడ్డీలో జామ్ విద్యార్థినిలు రెండవ బహుమతి గెలుచుకున్నారు. అలాగే అండర్ 17 క్యారమ్స్ లో మంజుల, అలేఖ్య రెండో బహుమతి, అండర్ 17 చెస్లో సనా %ఆ దీ% రెండవ బహుమతి అండర్ 19 800 మీటర్స్ రన్నింగ్ లో సాహిత్య రెండవ బహుమతి గెలుచుకున్నారు . అలాగే అండర్ 14 అథ్లెటిక్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో ఓవరాల్ ఛాంపియన్షిప్స్ సాధించారు. క్రీడా పోటీలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో కూడా విద్యార్థినిలు మొదటి బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థినులను వారి తల్లిదండ్రులను పిఈటి సుస్మిత పీడీ సుప్రియ మ్యూజిక్ టీచర్ స్వప్న లను కళాశాల ప్రిన్సిపల్ బి సంగీత మరియు అభినందనలు తెలిపారు.



# వాంకిడి తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం

**వాంకిడి నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** వాంకిడి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది సమయపాలనను పాటించడం లేదని స్థానికులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ సౌకర్యాల కోసం అనేక సార్లు వెళ్ళిన ప్రజలు సిబ్బంది నిర్లక్ష్యానికి గురవుతున్నారని, "రేపు రా" లేదా ఎల్లుండి రా" అనే వాదనలతో తిరస్కరించబడుతున్నారని ఆరోపించారు. ప్రజలు వర్క్‌షాప్ రేట్లు, ఫారం ప్రక్రియలలో ఎదుర్కొంటున్న కష్టాలను పంచుకున్నారు. వారిని పట్టించుకోకుండా ఉండటం కారణంగా, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. స్థానికులు, ఈ పరిస్థితిపై కలెక్టర్ వెంటనే జాగ్రత్తలు తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తాసిల్దార్ కార్యాలయ పనితీరు ప్రజల సమస్యలను గమనిస్తూ, సమయపాలనలో మానకాన్ని పాటించాలని ఆశిస్తున్నారు.

# గత 2020 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చెయ్యాలని

- సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సిపిఎం పార్టీ నాయకులు ముంజం ఆనంద్ కుమార్

**సిర్పూర్ (టి) నవంబర్ 10, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలంలో గత 20 20నుండి మీ సేవలో ఆన్లైన్ ద్వా రా కుల,నివాస,ఆదాయ ధ్రువీకర ణ పత్రల కొరకు దరఖాస్తు చేసు కున్న వారికి పెండింగ్లో ఉంచి సమీ క్ష నిర్వహించ కుండా జారీ చేయక పోవడం అన్యాయమని ఇది చాలా చాలాబాధాకరమని ఇట్టి విషయంపై తహసిల్దార్ నిమ్మకు నీరు అన్నట్టుగా వ్యవహ రిస్తున్నా రని కార్యాలయ అధికారులు ఎవ్వరు డబ్బులు ఇస్తే వారికే ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని మిగతా వారికి ఇవ్వడం లేదని చాలామంది ధ్రువీకరణ పత్రాలు పెండింగ్లో ఉన్నందున వారు ఏమి చేయాలో తోచక నిస్సహాస్థితిలో ఉన్నారని అన్నారు. కాబట్టి సమస్య తీవ్రతను గ్రహించి పెండింగ్ లో ఉన్న ధృవీకరణ పాత్రలు జారీ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలె క్టర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న కుల,ఆదాయ, నివాస, ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వసాకే సాయి, కూచిపూడి ఏసు కుమార్,తిమోతి తదిత రులు పాల్గొన్నారు.





## బంగల్ చెరువులో పర్యావరణాన్ని కాపాడాలి స్థానికులు కలెక్టర్ కు విజ్ఞప్తి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్, 10,ప్రజా జ్యోతి:** నిర్మల్ పట్టణంలోని వినాయక్ సాగర్ (బంగల్ చెరువు)లో పర్యావరణాన్ని కాపాడాలని స్థానికులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిశుభ్రమైన చెరువులో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వస్తున్న వైద్య వ్యర్థాలు, ఇంజక్షన్ సూదులు, మందు సీసాలు, ప్లాస్టిక్ సంచులు, మైలబట్టలు వంటి చెత్త పడేయడం వలన నీరు తీవ్రంగా కలుషితమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు స్నానాలు చేయడం, యువత స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని, ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజారోగ్యానికి ప్రమాదమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావిస్తూ, చెరువులో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును కాపాడేందుకు శుభ్రతా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ, గుమ్ముల అశోక్, బోడ శ్రీనివాస్, డా.,, తొగ్గిటి చారి,జంగిటి శ్రీనివాస్, పురస్తు మల్లేష్,ఈదన్నగారి రాజేశ్వర్,తోట రవి,సల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయిడ్లపై కేసు నమోదు

ఎస్సై రాహుల్ గైక్వాడ్ వెల్లడి



**ఖానాపూర్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణంలోని స్థానిక వెంకట సాయి లాడ్జిలో పేకాట ఆడుతున్నట్టు పక్క సమాచారంతో రైడ్ చేయగా ఆరుగురు పేకాటరాయిలను అదుపులో తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ ప్రకటనలో తెలిపారు మరో ఇద్దరు తప్పించుకున్నట్లు తెలిపారు

## నేటి నుండే శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ త్రయాహ్నిక ప్రతిష్ఠ మహోత్సవ జాతర

**సారంగాపూర్, నవంబర్ 10,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని దేవుళ్ళ గుట్ట ప్రాంతంలో ప్రతిష్టపన చర్యలు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 11 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉంటుందని చివరి రోజున గురువారం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఊరేగింపు అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ నిర్వాహకులు గౌడ సంఘం సభ్యులు అన్నారు. శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని గౌడ సంఘం సభ్యులు సోమవారం తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, ఏవో వికర్ అహ్మద్ డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ ఎస్బిఐ బ్యాంక్ సిబ్బందికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి

**ఖానాపూర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు ఖానాపూర్ పాత తాలూకా మండలాలైన ఖానాపూర్ కడెం పెంబి దస్తూరాబాదు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు స్థానిక ఖానాపూర్ మండలంలో సోమవారం మండలాభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పథకాల పారదర్శకంగా చేస్తున్న మన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో జరిగిన అవతలపై విచారణ చేపట్టినట్లు, నివేదికపై అధికారులు స్పందించి నోటీసులు సైతం జారీ చేశారని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఖాళీ ఉన్న వాటిలో లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తావ ..న్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లో రానున్న రెండు, మూడు విడతల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసి వర్తింప చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రధానంగా సిసి రోడ్లు నిలిచిపోయినట్లు దృష్టికి వచ్చిందని వెంటనే వాటిని పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి 15 కోట్ల నిధులు



వెచ్చించినట్లు తెలిపారు. అలాగే ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధుల కింద 5 కోట్ల రూపాయలు కేటాయించారని వాటిని అవసరమైన చోట వినియోగించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో నాయకులు ప్రజా సమస్యలను తెలుసుకొని అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, తహసిల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎం పి ఓ రత్నాకర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ లతోపాటు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి పిఎసిఎస్ లో సోమవారం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి లాభాలు గ్రహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, పిఎసిఎస్ సత్తెనపల్లి చైర్మన్ ఆమంద శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, తహసిల్దార్ సుజాత రెడ్డి, ఖానాపూర్ మాజీ మున్సిపల్



చైర్మన్ లు అంకం రాజేందర్, రాజూరా సత్యం లతో పాటు కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల పట్టణ అధ్యక్షులు దొరికిన దయానంద్ నిమ్మల రమేష్ శ్రీపాద శేషాద్రి వీరేశం కట్ట గంగన్న రైతులు తదితరులుపాల్గొన్నారు.

# లంబాడిలా తొలగింపు లక్ష్యంగా ఆదివాసిల పోరాటం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో లంబాడిలు ఎస్టీలు కాదు అనే ఉద్యమం ఉవ్వేత్తున నడుస్తుంది. ఈ ఉద్యమం రాష్ట్రం మొత్తం విస్తరణ జరిగి అశ్వారావు పేట నుండి ఆసి ఫాబాద్ వరకు ఒకే నినాదంగ మారాలి అనేది జాక్ ఆకాంక్ష. అందులో భాగంగా డిసెంబర్ 4న మేడారం సమ్మక్క ప్రాంతంలలో సభ నడపాలి అనేది ఆలో చన కాని రాష్ట్ర ప్రభుత్వం నూ తన గద్దేల అభివృద్ధి ప్రణాళిక కోయాల మూలాలతో గుడి ని ర్మాణం అవుతున్న క్రమంలో దానిని గౌరవిస్తు మరో సమ్మ క్క తల్లి పుట్టు నిలయం అయి న చిరుమల్లలో ఒక లక్ష మం దితో బహిరంగ సభ పెట్టాలని జాక్ నిర్ణయం తీసుకుంది. రెండవది గత నెల క్రితమే తు దుందెబ్బ ఆధ్వర్యంలో బహి రంగ సభ ఆసిఫాబాద్ లో ని ర్వహించడం జరుగుతుందని, దానిని కూడ లక్ష మంది తో వి జయ వంతం చేయాలని, బొగ్గుట్ట ఇల్లందు ( కోట మైస మ్మ ) అన్నపు రెడ్డి పల్లి, గుంజే దు, అచంపేటలలో బహిరంగ సభలు నిర్వహించాలనీ జాక్ నిర్ణయం చేసింది. ప్రజా ఉద్య మం ద్వారానే లక్ష్యం నెరవేరు తుందని, అందరం శాంతియు త పద్ధతిలో ఉద్యమ కార్యక్ర మాలు చేయాలనీ అన్నారు. లంబాడిలు బలంగా ఉన్నారని వారినీ చిత్తూ చేయాలి అంటే కుట్రలను చేదించాలని అన్నా రు. లంబాడి లు దేశ వ్యాప్తం గా ఎస్టీలు అయ్యే కుట్రలు చే స్తున్నారని, వాటిని తిప్పి కొట్టా లని అన్నా రు. ఎస్టీ జాబితా అంశాన్నీ పక్క తోవ పట్టించ టానికి కోయలు బస్తరు నుండి వచ్చా రని, గోండులు మహా రాష్ట్ర ,మధ్య ప్రదేశ్ నుండి వ లస వచ్చారని, బురద చళ్ళు తున్నారని వారు అన్నారు. ఈ కుట్రలు తిప్పికొట్టాలి అని అ న్నారు. అందుకే బహిరంగ స భలు నడిపి ఉద్యమాలు ఉద్య తం చేయాలి అని అన్నారు. ఇందులో భాగంగా చిరు మల్ల లో డిసెంబర్ 4 న లక్ష మంది తో బహిరంగ సభ, డిసెంబర్ 9న ఆసిఫాబాద్ లో తుడుందె బ్బ లక్ష మంది తో బహిరంగ సభ, అచ్చంపేట లో నవంబర్ 15 నా చెంచుల సభ, అన్నపు రెడ్డి పల్లి లో సభ, బొగ్గుట్ట (ఇల్లందు)లో నవంబర్ 30న సభ, గుంజేడు ముసలమ్మ సన్ని ది పాకాల కొత్త గూడలో నవం బర్ 23 న సభ నిర్వహిస్తున్న ట్లు జాక్ చైర్మన్ చుంచు రామ కృష్ణ, తుడుందెబ్బ రాష్ట్రఅధ్య క్షులు డాక్టర్ అరుణ్ కుమార్ లు తెలిపారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**నిర్మల్, నవంబర్ 10, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలం దించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలో అప్ చేసి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



# వరద రక్షణ కిట్లను అందజేసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,( ప్రజాజ్యోతి ):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులకు, భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ఉపయోగపడే రక్షణ కిట్లనుదకలెక్టర్ అభిలాష అభినవ్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే రోజుల్లో వర్షాలు, వరదల నుంచి రక్షణ పొందేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు అవసరమయ్యే పరికరాలు ఈ కిట్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనారాయణుడి బ్రహ్మోత్సవాలు



**అదిలాబాద్ టౌన్ నవంబర్ 10( ప్రజా జ్యోతి ) :** తెలంగాణలోనే అతి ప్రాచీనమైన ఆలయం అదిలాబాద్ జిల్లా జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం. దాదాపు ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ ఆలయం పల్లవ రాజుల గొప్పతనాన్ని చాటి చెప్పుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని అరస వేణి ఆలయం లాగే ఇక్కడ కూడా సూర్యకిరణాలు స్వామి వారి పాదాన్ని తాకుతాయి. అదిలాబాద్ జిల్లాలోని జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని తెలియని వారు ఎవరూ లేరు, నల్ల రాతితో నిర్మితమైన ఈ ఆలయం ఎనిమిది వందల సంవత్సరాల క్రితం పల్లవులు నిర్మించినట్టు ఆధారాలు ఉన్నాయి. ఆలయ ఆవరణలో ఉన్న శిలా శాసనాలు, ఆలయ ఆవరణలో చెక్కిన ఇరవై శ్లోకాలను బట్టి జైనథ్ లక్ష్మి నారాయణ స్వామి ఆలయం క్రీస్తు శకం నాలుగు నుంచి తొమ్మిదివ శతాబ్దందని అని చెప్పారు. దాదాపు ఐదు వందల ఏళ్లపాటు దక్షిణ భారతదేశాన్ని పాలించిన పల్లవుల కళా నైపుణ్యంతో ఈ ఆలయం కనిపిస్తుంది. పూర్తిగా జైన సంప్రదాయ ప్రకారం ఈ నిర్మాణం జరగడంతో ఇక్కడ జైనథ్ అనే పేరు వచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి. జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రత్యేకత ఉంది. తెల్లవారుజామున ఇక్కడ సూర్యకిరణాలు మొదటగా స్వామి వారి పాదాన్ని తాకుతాయి. ముందుగా స్వామి వారి పాదాన్ని తాకి మెల్లమెల్లగా స్వామి కిరీటం వరకు వస్తాయి. కిరీటం వైపు నుండి సూర్యకిరణాలు మరోసారి స్వామి వారి పాదాలను తాకి మాయమవుతాయి. ఈ అపురూపమైన దృష్టం దాదాపు పావుగంట పాటు భక్తులకు కనువిందు చేస్తుంది. నేను లేత సూర్యకిరణాలు స్వామివారిని తాకడంతో మూల విరాట్ బంగారు వర్ణంలోకి మారిపోతుంది. ప్రతి ఏటా కార్తిక మాఘ, మాసంలో వారం రోజులపాటు ఈ అద్భుతం కనిపిస్తుంది. ప్రతి ఏడాది ఫిబ్రవరి,ఏప్రిల్,ఆగస్టు నెలలో దసరా తర్వాత వచ్చే అశ్వయుజ పౌర్ణమి నాడు ఉదయభానుడి లేలేత సూర్యకిరణాలు లక్ష్మీనారాయణ స్వామి పాదాల మీద తాకుతాయి. అష్టకోణ ఆకృతిలో ఎంతో గొప్పగా నిర్మించిన జన లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని భక్తుల కొడుతున్నారు. ఈ జాతర ప్రతి ఏటా నవంబర్ మాసంలో ఉంటుంది. ఈ జాతరనను సందర్శించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు వస్తారు.

# ఆదివాసి మహిళ సోనీకి న్యాయం చేయాలి

**కలెక్టరేట్ ఎదుట ఆదివాసి గిరిజనుల ధర్నా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా అదిలాబాద్ రూరల్ మండలం బెల్లూరి గ్రా మానికి చెందిన ఆదివాసి వివా హిత గెడం సోనీ కి న్యాయం చేయాలని ఆదివాసి గిరిజను లు ఆందోళనకు దిగారు. సోనీ అనే మహిళను ఆమెను ప్రే మించి పెళ్లి చేసుకున్న భర్తతో పాటు అత్తమామలు తీవ్రంగా వేధించారని,పోలీసులు భర్త ను అరెస్టు చేసి అత్తా,మామల ను వదిలి పెట్టారని, సోనీ అత్త మామలను కూడా వెంటనే అ రెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సోనీ కి న్యాయం చేయా లని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఐద్వా ఆద్వర్యంలో బాధిత మ హిళతో పాటు ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవా రం ధర్నా నిర్వహించారు.




# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

**స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ను నిరంతరం పర్యవేక్షించాలి**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,( ప్రజాజ్యోతి )** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోయా పంట కొనుగోలులో వేలి ముద్ర నిబంధనలు తొలగించాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** రైతుల నుండి సోయా కొనుగో లు లో ప్రభుత్వం విధించిన వే లి ముద్రల నిబంధనలు తొల గించాలని మాజీ మంత్రి, బి ఆ ర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశా రు.మార్కెట్ యార్డులో సోయా పంట కొనుగోలులలో వేలిము ద్ర నిబంధనలు తొలగించాల ని, రైతులకు, రైతు కుటుంబా లకు సౌకర్యంగా ఉన్నటువంటి ఓటీపీ విధానాన్ని వర్తింపజేయ డం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పత్తి కొనుగోలు విధంగానే సోయా కొనుగోలను ఓటిపి విధానం ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించి రైతులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను మీడియా ముందు వివరించారు. జోగు రామన్న మాట్లాడుతూ రైతన్న కి అండగా ఉండాల్సిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులపై దృష్టి సారించకుండా రాజకీ య స్వలాభిపేక్ష పై దృష్టి సా రించడం సిగ్గుచేటు అని అన్నా రు. రైతులపై కనీస చిత్తశుద్ధి లే ని ఆదిలాబాద్ ఎంపీ,ఎమ్మెల్యే లు అనవసర రాద్ధాంతం చేస్తూ అన్నదాతలను పక్కదారి ప ట్టించే ప్రయత్నాలు చేస్తు న్నా రని, కేంద్రం పరిధిలోని ఫసల్ బీమా యోజన గురించి కలెక్ట ర్ కు వినతిపత్రం ఇవ్వడం దే ని కి నిదర్శనమని మాజీమంత్రి జోగురామన్న మండిపడ్డారు. తేమ శాతం నిబంధనలతో రై తులు ఓ వైపు అల్లాడుతుంటే ఎంపీ, ఎమ్మెల్యే పట్టనట్లు వ్య వహరిస్తున్నారని ధ్వజమెత్తా రు. తేమ నిబంధనల గురించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుం డా, ఎమ్మెస్పి సూత్రాల అను సరంగా కొనుగోళ్లు జరిపేలా శ్ర ద్ధ వహించకుండా రైతులపై క పట ప్రేమను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఫసల్ బీమా యోజ న గడువు పూర్తయిన తర్వాత ప్రస్తుతం రాద్ధాంతం చేస్తే ఫలి తం ఏంటన్న ఆయన ఈ పథ కం ప్రీమియం తామే కడతామ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీపై ఎందుకు ప్ర శ్నించడం లేదన్నారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసమే రైతులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. గత %ఎతీం% ప్రభుత్వ హయాంలో నీళ్లతో ఉన్న సోయాను సైతం కొనుగోలు చేశామని, సోయా పంటకు తేమ నిబంధననే ఉండేదికాదని. ఓటిపి ఓటీపీ విధానం ద్వారా ప్రతి రైతు వద్ద సోయా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు అరిగోస పడుతుంటే... ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రైతుకు న్యాయం జరిగేంత వరకు వారి తరపున బి ఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని స్పష్టం చేశారు. రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే ఎంపీ, ఎమ్మెల్యేలను రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ,గంద్రత్ రమేష్,చెందాల రాజన్న, అప్కాిమ్ గంగయ్య, స్వరూప రాణి, ధమ్మా పాల్, వాగ్మారె ప్రశాంత్,దయానంద్ కలిమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 న హాలో ఆదివాసీ- చలో ఉట్నూర్

**ఆదివాసి సంఘాల నాయకులు వాల్ పోస్టర్ లు విడుదల**

**ఇచ్చోడ, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** చట్ట బద్దత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచితొలగించా లని డిమాండ్ తో ఈ నెల23న హాలో ఆదివాసి చలో ఉట్నూర్ బహిరంగ సభ నిర్వహిస్తున్నా మని, ఈ సభకు ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో ని ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యా లని ఆదివాసి గిరిజన సంఘా ల నాయకులు కోరారు. ఈ మే రకు సోమవారం ఇచ్చోడ లోని కొమరం భీమ్ భవన్ లో వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఆదివాసీ బచావో, లంబాడా హటావో అనే ప్రధాన నినాదం తో గత 30 సంవత్సరాల నుం డి పోరాటం చేస్తూన్నా ఆదివా సీ నాయకులు వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుం డి తొలిగించలానే ఏకైక డి మాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీ డీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పే రిట ఆదివాసిల భారీ బహిరం గ సభకు అన్ని ఆదివాసీల సం ఘాల నాయకులు పిలుపు ని చ్చారు. ఈ సందర్భంగా ఈ స భకు ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లా నుండి ఆదివాసులు పెద్ద మొత్తం లో ఆదివాసీ ప్రజలు తరలి రావాలని కోరారు. ఆది లాబాద్ జిల్లా అంటేనే ఉద్య మాల గడ్డ గా పేరు పొం దింద ని, అలాంటిది ఉట్నూర్ సభకు భారీ నుంచి అతి భారీగా ప్రజ లు తరలి వచ్చి సభను విజ యవంతం చేయాలని అన్నా రు. ఈ సభకు అన్ని కుల సం ఘాలు, ప్రజా సంఘాలు, ఉ ద్యోగ సంఘాలు కలిసి పని చే యాలనీ ఈ సందర్భంగా తెలి పారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, మెడిగూడ సార్మే డి మెస్రం శంబు,ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు రాయి సిడాం జంగు, బిరుదు గోండ్ తోటి సం ఘం జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్,తుడుం దెబ్బ బోథ్ డివి జన్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆత్రం మహెందర్, ఆదివాసీ సేన వి ద్యార్థి జిల్లా కన్వీనర్ కొట్నాక్ గణేష్,ఆదివాసీ సేన జిల్లా ఉప అధ్యక్షులు పెందూర్ కేశవ్, తు డుం దెబ్బ మండల నాయకు లు సిడాం మురళి కృష్ణ, మెడి గూడ రాయి సెంటర్ సభ్యులు కాత్లె విఠ్ఠల్, తుడుం దెబ్బ ఇ చ్చోడ నాయకులు చాకటి పవ న్, కొడప నాగోరావ్ కొలాం సం ఘ నాయకులు,మెస్రం చీత్రు దేవరీ బొజ్జు గూడా,సిడం గంగారాం మాజీ సర్పంచ్ న ర్సాపూర్, సిడాం మారు పటేల్ దుపర్ పేట్, తదితరులు పా ల్గొన్నారు.






# ఆదాయ వినియోగంలో పారదర్శకత

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,( ప్రజాజ్యోతి ):** జిల్లా కలెక్టరు అభిలాష అభినవ్ గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మున్సిపల్ శాఖలకు వివిధ నిధులు, పన్నులు, తదితర రూపేనా సమకూరే నిధులు, ఆదాయాన్ని పారదర్శకంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలకు వివిధ రూపాల్లో ప్రభుత్వాలు అందించే నిధులు, స్థానికంగా.అద్దెలు, వివిధ పన్నులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, లైసెన్సు ఫీజులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, సంతలు, లే అవుట్లు, రిజిస్ట్రేషన్ లు, తదితర రూపాల్లో సమకూరిన నిధులు, వాటిలోంచి వినియోగించిన నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి ఒక్క రూపాయిని, సమగ్రంగా ప్రజల సౌకర్యార్థం వినియోగించాలని అన్నారు. వివిధ రూపాల్లో శాఖలకు వచ్చే ఆదాయం పెంపుపై దృష్ట సారించాలని పేర్కొన్నారు. ప్రజలంతా నూతన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా పొందాలని వివరించారుఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, ఖానాపూర్ ల మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిశీ లించి పరిష్కరించాలి

**✦జిల్లా కలెక్టర్ రాజర్షి షా ✦అందె శ్రీ మృతి కి సంతాపం**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వేగంగా, పారదర్శకంగా పరిశీ లించి సకాలంలో పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలె క్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వా రా వచ్చిన ప్రతి అర్జీని సంబం ధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్ధారించి, పరిష్కా రానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉ పాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 108 దరఖాస్తులు అందాయ ని, వాటిని శాఖల వారీగా త్వ రితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించా రు. అనంతరం తెలంగాణ రా ష్ట్ర గీతం రచయిత, కవి అందే శ్రీ మరణ వార్త పై కలెక్టర్, అద నపు కలెక్టర్, అధికారులు రెం డు నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో స్రవంతి, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి

**ప్రతి ఒక సమస్య పట్ల బాధ్య తయుతంగా వ్యవహరించాలి**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు ల స్వీకరణ**

**32 ఫిర్యాదులు స్వీకరణ**

**వెంటనే పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రతి ఒక్క సమస్య పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.సోమ వారం పోలీసు ముఖ్య కార్యా లయంలో ప్రజా ఫిర్యాదుల రో జును జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి ప్రజలు జిల్లా ఎస్పీ ని నేరుగా కలిసి తమ స మస్యలను విన్నవించుకున్నా రు. సమస్యలను విన్న జిల్లా ఎ స్పీ సంబంధిత పోలీసు అధి కా రులకు ఫోన్ ద్వారా ఆదేశాలి చ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని, ప్రతి ఒక్క సమస్య ను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వ తంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. సోమ వా రం పోలీసు ముఖ్య కార్యా యంలో దాదాపు 32 మంది ఫిర్యాదుదారులు తమ సమ స్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు, ఫోర్జ రీ సమస్యలు, అన్నదమ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసులకు సంబంధించిన ఫిర్యా దులను జిల్లా ఎస్పీకి ప్రజలు నేరుగా తెలియజేశారు.సుదూ ర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ కి సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ అనే కా ర్యక్రమం ద్వారా ప్రారంభించ బడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచా రం కానీ ఫిర్యాదులను కానీ తె లియజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొం దరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవి త, సిబ్బంది వామన్ తదితరు లు పాల్గొన్నారు.

# అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలి




మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వరి, పత్తి, సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంచనా కొనుగోలు, ఇప్పటివరకు కొనుగోలు చేసిన పంట, ఇంకనూ ప్రారంభించాల్సిన కొనుగోలు కేంద్రాలు, కొనుగోలు చేయాల్సిన పంట, తదితర అంశాల వివరాలను పలువురు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట కొనుగోలుకు ఈనెల కీలకమని, అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తూ, పంట ధాన్యం నష్టపోకుండా చూడాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు ఉపశమనం కలిగేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని అన్నారు. కౌలు రైతులకు తమ పంటను అమ్ముకునే విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. వెంట వెంటనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని తెలిపారు. పంటల కొనుగోలులో రాబోయే 3,4 వారాలు అత్యంత కీలకమని మంత్రి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా కూడా అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంకా ఏవైనా పంటల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే వెంటనే ప్రారంభించాలన్నారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు వెసులుబాటు కలిగించాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. టార్పలిన్ లు, గన్ని సంచులు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పంటలన్నింటినీ రైతులు ప్రభుత్వానికే అమ్మేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. రోజువారీగా కొనుగోలు చేసిన పంటల వివరాలు తమకు అందజేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యపు వివరాలు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ రోజువారీగా పూర్తి చేసి, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని అన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోనికి అమ్మేందుకు తీసుకురాకుండా ఉండేలా అన్ని అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే పౌర సరఫరాల టోల్ ఫ్రీ నెంబర్ 91829 58858 ను సంప్రదించాలని సూచించారు. పంటల కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత సమయంలో పంటల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డిఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డి సి ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# పంటల కొనుగోలు సజావుగా సాగుతుంది

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** జిల్లాలో పత్తి, సోయా, మొక్క జొన్న కొనుగోళ్ల కేంద్రాలు ప్రా రంభమై కొనుగోళ్ళు సజావుగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవా రం హైదరాబాద్ నుండి వరి ధా న్యం, పత్తి, సోయా కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాలు, వ్యవ సాయ శాఖల మంత్రులు ఉ త్తం కుమార్ రెడ్డి, తుమ్మల నా గేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలి సి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖ ల అధికారుల తో నిర్వహించి న వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 11 పత్తి కొనుగోలు కేం ద్రాలు, 33 జిన్నింగ్ మిల్లులు ద్వారా కొనుగోళ్ళు ప్రారంభమ య్యాయి అని తెలిపారు. కొ నుగోళ్లను 12 క్వింటాలకు పెం చాలని, కౌలు రైతులకు ఏఈఓ ల ద్వారా మేజ్, సోయాబీన్ అవకాశం కల్పించాలని కలెక్టర్ మంత్రులను కోరారు. వీటితో పాటు జిల్లాలో 12 సోయాబీ న్, 6 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్ళు స జావుగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభించ ను న్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిప్యూటీ కలెక్ట ర్ వంశీకృష్ణ, వ్యవసాయ మా ర్కెటింగ్, రవాణా, సిసిఐ, ఇత ర సంబంధిత శాఖల అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# పంట విక్రయాల్లో నిబంధనలు సడలించాలి

**మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు ప టేల్ వినతి**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):** పత్తి, సోయా, మొక్కజొన్న వి క్రయాల్లో నిబంధనలు సడలిం చి రైతుల నుంచి మద్దతు ధర తో కొనుగోలు చేయాలని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల శం కర్, ముధోల్ ఎమ్మెల్యే రామా రావు పటేల్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం ఇచ్చా రు. జిల్లాలో కురిసిన అకాల వ ర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత కొద్దిగా దెబ్బ తినడం వల్ల కొనుగోలు చేయడానికి అ ధికారులు నిరాకరిస్తున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లా రు. పంటను విక్రయించేందుకు రైతే రావాలని నిబంధనలు ఉండడంతో వృద్ధులు కొంత మంది మహిళలు రాలేని పరి స్థితి ఉందని, అలాంటి సమ యంలో వారి కుటుంబీకులకు అవకాశం కల్పించాలని కోరా రు. పత్తి పంటలో 12 క్వింటాళ్ల వరకు విక్రయించేందుకు అవ కాశం ఉండేదని, దాన్ని 7 క్విం టాళ్లకు కుదించడం వల్ల రైతు లు నష్టపోతున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 క్వింటాళ్ల పరిమితికి సన్నద్ధతో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇక్క డి పరిస్థితులు వివరిస్తూ లేఖ రాస్తే కేంద్ర ప్రభుత్వం ఆమోది స్తుందని మంత్రితో అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలామంది పోరంబోకు భూ ముల్లో పంటలు సాగు చేశారని వీరితోపాటు అనేకమంది రై తులు, ఇతర రైతుల భూము లను కౌలుకు తీసుకొని పంట లు సాగు చేశారని, వారి పేర్లు సర్వేలో లేకపోవడం వల్ల పం టలను విక్రయించు కోలేక పో తున్నారని వారు మంత్రికి వి వరించారు. పరిమితి పెంపు నాణ్యతలేని సోయా కొనుగో లు తదితర వాటిపై మంత్రి సిసిఐ అధికారులు సాను కూ లంగా స్పందించారని, త్వర లోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లే దని ఎమ్మెల్యేలు పాయల శం కర్, రామారావు పటేల్ లు అ న్నారు.

# తెలంగాణగానం...మూగపోయింది..!!

**అందెశ్రీ ప్రస్థానం..**

1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం రచించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఇటీవల రూ.కోటి పురస్కారం తెలంగాణ ప్రభుత్వం అందించింది. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకు న్నారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం పొందారు.

2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ సాధించారు. 2015లో దాశరథి సాహితీ పురస్కారంఅందుకున్నారు.

2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం తీసుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం సాధించారు. 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం పొందారు. లోక్ నాయక్ పురస్కారం అందుకున్నారు. నిన్ను అవార్డులు రివార్డులు అందుకున్న



అందెశ్రీ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన రచనలు కవితలు, ఉద్యమానికి జీవంపోసిఉద్యమకారులను చైతన్యపరిచిన జ్ఞాపకాలు నేడు ఆయన మరణం ఒక వేదనం. ఆయన జ్ఞాపకాలు భావితరాలకుదిక్సూచి వంటిది. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర ఓ కెరటం లాంటిది. ఆయన ఎక్కడ ఉన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ ప్రజలు ,కవులు, మేధావులు, జర్నలిస్టులు, ఉద్యమకారులు విప్రాణా నమస్సుమాంజాలులు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 10 ,( ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మా ర్మాట్ అన్నారు. సోమవారం ఐ టిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యా లయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో వివిధ స మస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నేరడిగొండ మండలం నేరడి గొండ గ్రామానికి చెందిన పర శురామ్, తనకు బోర్ వెల్ మం జూరు కోరుతూ అర్జీ సమర్పిం చారు. ఇంద్రవెల్లి మండలం మార్కగూడ గ్రామానికి చెందిన కొడప భీంరావ్ తనకు కిరాణా దుకాణం లోన్ ఇప్పించమని కోరుతూ అర్జీ సమర్పించారు. గుడిహత్నూర్ మండలం తో షం గ్రామానికి చెందిన కోహ చ్చాడా నారాయణ తనకు గే దల



లోన్ మంజూరు చేయా లని కోరుతూ అర్జీ సమర్పిం చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇంది రమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వ యం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శా ఖలకు సంబంధించిన సమస్య లు పరిష్కరించాలని దరఖాస్తు లు అందజేశారు. ఈ సందర్భం గా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ ప్రజావాణిలో అందిన దర ఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ ప్రాంగణంలో అ దనపు వైద్యశాఖ అధికారి ద్వా రా ఏర్పాటు చేసిన ఉచిత వై ద్య శిబిరం సందర్శించి ఔషధా లను పరికరాలను పరిశీలిం చి పరీక్షలు చేయించు కున్నారు. ప్రజావాణి కి వచ్చే ప్రజలం దరికీ పరీక్షలు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# టేకు దుంగల పట్టివేత

సిసీసీ నస్పూర్, నవంబర్ 8 : నస్పూర్ పట్టణంలో అనుమతిలేని టేకు దుంగలను ఫారెస్ట్ అధికారులు శనివారం పట్టుకున్నారు. ఊరుశ్రీరాంపూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా టేకు కలపతో ఫర్నిచర్ తయారు చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు దాడులు నిర్వహించి కలపతో పాటు ఫర్నిచర్ యాంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. కలపతో పాటు ఫర్నిచర్ విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని డిప్యూటీ ఎఫ్ఆర్వో అబ్దుల్ అజాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్కాడ్ సెక్షన్ అధికారి రవి, సిబ్బంది పాల్గొన్నారు. జన్నారం డివిజన్ ఇందన్‌పల్లి రేంజ్‌లోని లోతొర్రెలో శనివారం రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణతో పాటు సిబ్బంది దాడులు చేసి తొమ్మిది టేకు దుంగలు పట్టుకున్నారు. కొందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అడవుల్లో నుంచి చెట్లు నరికారని, దుంగలు దాచి ఉంచారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా, రూ. లక్ష విలువైన కలపను పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# కంటి పరీక్ష యంత్రం ఎక్కడ?

కాగజ్‌నగర్, నవంబర్ 8 : కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు చెందిన సుమారు రూ. 5 లక్షల విలువైన కంటి పరీక్ష యంత్రం(ఆప్టోమెట్రిస్ట్) జాడ లేకుండా పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న కంటి పరీక్ష వైద్య నిపుణుడు కరీంనగర్‌లోని తన సొంత క్లినిక్‌లో వాడుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. సుమారు మూడు నెలల క్రితం యంత్రాన్ని తన సొంత కారులో తీసుకెళ్తుండగా, అక్కడే ఉన్న ఒక అధికారి ఎక్కడికి తీసుకెళ్తున్నావని ప్రశ్నించగా, కౌటాల దవాఖానకు అని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ యంత్రం ఎక్కడ ఉందో తెలియడం లేదు. ఈ విషయమై డీఎంహెచ్‌వో సీతారాంను ఫోన్‌లో సంప్రదించగా, యంత్రం రిపేర్‌లో ఉందని తెలిపారు. కంటి పరీక్ష వైద్య నిపుణుడు వాడుతున్నట్లు ఆరోపణలున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లగా, తెలుసుకుంటానని ఫోన్ పెట్టేశారు. అలాగే ఈ విషయమై యూడీసీ రవికిరణ్‌కు సంప్రదించగా తనకేమీ సమాచారం లేదని, యంత్రం తరలించేటప్పుడు లిఖితపూర్వకంగా ఎలాంటి పత్రం ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ దవాఖానకు చెందిన సుమారు రూ.5 లక్షల విలువ చేసే కంటి పరీక్ష యంత్రం ఎవరికీ చెప్పకుండా తరలించుకుపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్ల క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన ఓ కంటి పరీక్ష వైద్య నిపుణుడు నిర్మల్‌కు బదిలీపై వెళ్లారు. ఆ సమయంలో కరీంనగర్‌లో విధులు నిర్వహిస్తున్న మరో వ్యక్తి ఇక్కడికి వచ్చారు. అప్పటి నుంచి ఇక్కడ సక్రమంగా సేవలు అందడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కంటి పరీక్ష యంత్రం తిరిగి దవాఖానకు తీసుకొచ్చి పరీక్షలకు వచ్చే వారికి సేవలందించాలని వారు కోరుతున్నారు.